Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర

# ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Monday, 29-11-1943 No. 201

# మద్యనిషేధశాసనం రద్దు: మద్రాసు ముస్లింలీగు ఖండన

## ప్రభుత్వచర్య ప్రజానర్థదాయకం

మదరాసు, నవంబరు 28:—

చెన్నరాజధాని ముస్లింలీగు కార్యదర్శులు శ్రీ టి. యం. అహ్మద్ ఇబ్రహీము అడ్వొకేటు, అబ్దుల్ లతీఫ్ ఫరూకీ, యం. జే జమాల్ మొహిదీన్ గార్లు యీ దిగువరీతి ప్రకటన వెలువరిస్తున్నారు. నాలుగుజిల్లాలలో అమలులోనుండిన మద్యనిషేధం తీసివేయుట ప్రజాబాహుళ్య ఆరోగ్యాభివృద్ధికి అత్యంతానర్థదాయకమైన చర్య. మద్యపానం చేయరాదని అన్నిమతాలు ఒకవైపున ఘోషిస్తున్నవి. అయితే మన ప్రభుత్వం మాత్రం త్రాగుబోతులను శిక్షించుటకు బదులుగా త్రాగుడును ప్రోత్సహింప నెంచియున్నారు. అనేక దుర్గుణములకు కారకమగు త్రాగుడు దుర్గుణమును ఇస్లాంమతం ఘంటాపథముగా ఖండించియున్నది. మద్యపానము నిషేధమని కొరానులోయున్న విషయం ఎల్లరకు విదితమే. ముస్లిములు మద్యనిషేధమును సంపూర్ణముగా ఆనాదినుండి పాటిస్తున్నారనేవిషయం రెండు కాయిదె ఎపాక్ పేలరుగారు 1887 లో ఉల్వరు కాంట్రాక్టునందు చర్చికాంగ్రెసులో ఒప్పుకొన్నారు. ముస్లిములు యీ దుర్గుణమును మేకొంటైనను లేకుండా జేయుకార్యమును కప్పక బలపరుస్తురేగాని నిషేధం తొలగించుటకు యెన్నటికిని ఒప్పుకోజాలరు. ముస్లింజాతివారిలో మాత్రం యీ విషయమున ఏలాటి భేదాభిప్రాయం లేదు. ముస్లిములకు మద్యపానము చేయుట నిషేధముగా నుండుటయే కాదు. సారాయము తదితర పానీయములను అమ్ముటయు వాటివల్ల ధనార్జన చేయుట కూడా ముస్లిములకు నిషేధమేగనుక, మదరాసుప్రభుత్వం మద్యనిషేధం తొలగిస్తూ చేసిన ఉత్తరువు ముస్లిములకు ఏ మాత్రం రుచింపదు. మద్యవిక్రయం నిషేధించడంవల్ల దొంగసారాయము తయారుచేయు నేరాలు ఎక్కువైనయడల అట్టి నేరాలు అణచుట ప్రభుత్వకర్తవ్యంగాని నేరాలు చేయువారిని పట్టలేనియీ విధముగా మద్యనిషేధమే తొలగించుట ఏమి న్యాయమో తెలియకున్నది. నిషేధం తొలగించుటవల్ల వచ్చే ఆదాయం ప్రజావసరాలకే ఉపయోగింపబడు నవేవాదన ఏమాత్రం ముస్లిములకు రుచింపదు. ఏలనగా అడబ్బు చెడ్డడబ్బు. కర్షక కార్మిక జనానికి కల్లు ఒకవిధమైన ఆహారమనికూడా ప్రభుత్వం తెలుపుట చోద్యముగానున్నది.

మద్యనిషేధం యింకా వ్యాప్తిచేయుట ప్రభుత్వంయొక్క ముఖ్యధర్మంగాని దానిని తొలగించుట కాదు. నిషేధంవల్ల కలిగే లోటును భర్తీచేయుటకే అమ్మకాలపన్ను పెంచుట పన్నువిధింపబడినవి. ఇపుడు ప్రభుత్వం అమ్మకాలపన్నును హెచ్చించికూడా నున్నది. అట్లుండగా నిషేధమును తొలగించుట ఏమాత్రం భావ్యం కాజేరదు.

## 'జర్మనీ అప్పుడే లొంగద.'

వాషింగ్టన్, నవంబరు 27:—

జర్మనీకి ఇపుడప్పుడే నిర్బంధంగా లొంగిపోయే ఆలోచన కలిగిందని మిత్రరాజ్యాలు భావించడంలేదని రాయిటర్ వ్రాయగా వార్త. రేపు రాజ్యత్రయాధిపతులు సమావేశానంతరం స్టాలిన్, చర్చిల్, రూజవెల్టులు నిర్బంధంగా శరణు వేడమని జర్మను ప్రజల నుద్దేశించి చేయగల ప్రకటనకు ప్రస్తుతం జర్మనీ నగరాలపై నిరంతం జరిగే విమానదాడులే ప్రాతిపదిక యని విషయజ్ఞులంటున్నారు.

## ఎదురు దెబ్బ తీసెదము'

### డాక్టర్ గోబెల్స్ ప్రసంగం

బెర్లిన్, నవంబరు 28:—

శత్రువుపై పగసాధించి, దెబ్బకుదెబ్బ కొట్టింపుకేగంతో గొట్టడానికి జర్మనులు సిద్ధపడివున్నారని నేడు డాక్టర్ గోబెల్స్ వర్షాకాలపు సినిమా వినోదప్రచారక సభలో ఉపన్యసిస్తూ ప్రకటించాడు.

"శత్రువు మనపై కురిపిస్తున్న అగ్నివర్షం నేడు మన కన్నిటికన్నా పెద్ద సమస్యగా ఏర్పడింది. ఈ నీచపుపృత్తి నవలంబించిన శత్రువుకు ఫలప్రదం కావడంకల్ల జర్మనులకు ఇందుమూలాన భయోత్పాతం గలిగించవచ్చునని శత్రువు ఆశకాబోలు! సులభంగా గెలుపొంది పోగలమని బహుశా శత్రువిశ్వయమై వుండవచ్చునని" చెప్పి గోబెల్స్ ప్రసంగకర్తగా ఇలా అన్నాడు: "భీకరస్థనధీర వారులను దుర్వార్తలకు వారు మన కిచ్చినదంతా, ఇవ్వబోయేదంతా వడ్డీకి వడ్డీ కట్టి చెల్లించి వేయవలెనని జర్మనులు దృఢసంకల్పంతో వున్నారు."

### నిర్బంధంగా జర్మనీలొంగదట

నిర్బంధంగా జర్మనీ లొంగిపోవలెనని మిత్రరాజ్యాధిపతులు జేసిన ప్రకటనలను గురించి గోబెల్స్ ఇలా ప్రసంగించాడు. "శత్రువుల ఈ కోరికకు నా సమాధానం ఇంతే. ఆ పని చస్తేజరగదు."

"గత యుద్ధంలో జర్మనీప్రజలను పస్తుమార్చి పగవారు పోరు సల్పినారు. ఈ పర్యాయం గంధకం నిప్పు తెచ్చి స్త్రీలపైన బిడ్డలపైన విసిరిపోతున్నారు. చంపితే సాయుధులైన జర్మనుసైనికులను చంపవలెను గాని నిస్సహాయులైన స్త్రీలమీద బిడ్డలమీద నిప్పులు జల్లితే ప్రయోజనమేమి? ఇటువంటి దుర్వార్తలపుపనులు చేస్తూ కూడా కపటియైన శత్రువు దైవము తన కనుకూలుడని ప్రచారం సాగిస్తున్నాడు. రహస్యంగా తనకు తోడ్పడగలవారితోపం జర్మనులతో సం ఎదురుచూస్తున్నాడు. జర్మనులందరు ఏకమై శత్రువుపై ఆగ్రహావేశులై వున్నారని తెలియదా? తెలియకపోతే జర్మనీ పంగతి బొత్తిగా తెలియదనే అనవలెను. శత్రు విమానదాడులలో చనిపోయిన బిడ్డలసంఖ్య మొత్తాన తక్కువే. చాలమందిని ముందుగనే ప్రమాదానికి గురికాగల ప్రాంతంనుండి తప్పించి వేయడం జరిగింది. బాలురు, యువకులు రక్షణ కార్యములందు నిమగ్నులైనందుకు జర్మనీవారిని గురించి సగర్వంగా ప్రకటించుకోగలుగుతున్నది."

చివరకు జర్మను ప్రజలను ఇలా ఉద్బోధించి గోబెల్స్ ప్రసంగం ముగింపుచేశాడు. "జర్మను ప్రజలిక శాంతచిత్తులై వుండవచ్చును. ప్రభుత్వం అహోరాత్రస్య శ్రమించి దెబ్బకు దెబ్బతీసేటందుకు సర్వసన్నాహాలు చేసింది. ఇకమీద చూడబోతారు తడాకా! బ్రిటిష్ మీదికి మన శక్తులు విజృంభించినప్పుడు, మన నగరాలమీద మంటలో, చీకటిచాటున తమవారు వచ్చి చేసిన దాడులఫలం, మన దేశంలోని స్త్రీలమీద బిడ్డలమీద నిప్పులు కురిపించి తమవారు చేసిన నాజీభీభత్సం ఫలితం బ్రిటిషు ప్రజలకు తెలిసివస్తుంది."

సీసా 1 కి 1 రూపాయి.

# తుంగభద్ర నీటిపంపకపు పరిష్కారం

## సర్. రామస్వామిముదల్యారు నియామకం

### మద్రాసు, మైసూరు, హైదరాబాదు ప్రభుత్వాలవారితో సంప్రదింపులు

### యేడాదిలోగా ప్రాజెక్టు ప్రారంభం కావచ్చును

మదరాసు, నవంబరు 29:—

హైదరాబాదు-మద్రాసు ప్రభుత్వములకు తుంగభద్ర ప్రాజెక్టు నీటిపంపకపు తగాదా విషయమై రెండు ప్రభుత్వములు ఇండియా ప్రభుత్వమును మధ్యవర్తిగావుండి తగాదా పరిష్కారము చేయమని కోరియుండిరి.

ఈ సందర్భమున వైస్రాయి కార్యవర్గ సభ్యులైన సర్ యె. రామస్వామి మొదలియారుగారు రెండు ప్రభుత్వములమధ్య తగాదాను పరిష్కరించుటకు మధ్యవర్తిగా నియమించబడినట్లును, అందుకనే రామస్వామి మొదలియారుగారు మొన్న హైద్రాబాదు సంస్థానమునకు పోయి రెండు దినము లుండి ఆ ప్రభుత్వముతో మంతనములు జరిపి, వారి నీటిపంపకపు విషయమైన నిశ్చితాభిప్రాయములను కనుగొని తెంగుపూరు పోయిరనియూ ఆక్కడకూడా తుంగభద్ర ప్రాజెక్టు విషయమై మైసూరు ప్రభుత్వముతో కూడా మాటలాడి డిసెంబరు ఒకటి రెండు తారీఖులలో మద్రాసువచ్చి, మద్రాసు ప్రభుత్వమువారి అభిప్రాయములను కూడా కనుగొన్నమీదట వారి తీర్పు నిచ్చెదరని తెలియుచున్నది. హైదరాబాదు ప్రభుత్వముకూడా తుంగభద్రప్రాజెక్టు విషయమై ఆత్రం చూపుచున్నదట. సుమారు 10 నెల్లలో రామస్వామి మొదలియారుగారి తీర్పు ననుసరించి తుంగభద్రప్రాజెక్టు ప్రారంభింపబడునని తెలియుచున్నది.

తుంగభద్ర ప్రాజెక్టువిషయమయి ఆందోళన సుమారు 40 సంవత్సరములనుండి సాగుచున్నది. 1903 సంవత్సరములో ప్రభుత్వపు యిరిగేషను కమిటీవారుకూడా తుంగభద్రప్రాజెక్టు అవసరాన్ని గురించి గట్టిగా సిఫార్సు చేసింది.

హైదరాబాదులో మాట్లాడుచూ రామస్వామి మొదలియారుగారు, ఎలెక్ట్రిక్ స్కీములద్వారా పరిశ్రమలను వృద్ధిచేయవలెనని జెప్పియుండిరి. తుంగభద్రప్రాజెక్టు పాసుకూలమైతేనే తప్ప, ఈ ప్రాంతములలో విద్యుచ్ఛక్తిస్కీము తయారు చేయుటకు వీలులేదు.

కాంగ్రెసు ప్రభుత్వమువారు తుంగభద్ర ప్రాజెక్టు విషయమై మైసూరు ప్రభుత్వమువారితోను, బొంబాయి ప్రభుత్వమువారితోను నీటిపంపకము విషయమై ఒకవిధమైన నిర్ణయానికి వచ్చిరి. కాని హైదరాబాదు ప్రభుత్వముతో సంప్రదింపులు జరుపుతూండగా వారు రాజీనామాల నివ్వవలసి వచ్చింది.

* * *

లోగడ శ్రీ శోంఠి రామమూర్తిగారు చెప్పినది:—

గత మాసాంతం బళ్లారిలో 23 వ ఆంధ్రమహాసభను ప్రారంభించుతూ మదరాసు గవర్నరు అడ్వయిజరు శ్రీ శోంఠి రామమూర్తి పంతులుగారు ఓపికపట్టండి "తుంగభద్రప్రాజెక్టు నిర్మాణం జరిగి తీరుతుందని" ప్రకటించిన సంగతి పాఠకులకు జ్ఞాపకముండి యుండవచ్చును.

అంతేగాక శ్రీరామమూర్తిగారా సందర్భములో యింకా ఈవిధముగకూడ చెప్పిరి "తుంగభద్రానది చిన్నది. అయినప్పటికి దానిని వర్తించిన ప్రాంతాలవారు చాలామంది కావడంచేత, పురాణకాలంనాటి ద్రౌపదివలె ఈమె పాణిగ్రహవిషయమై కొన్ని చిక్కులు ఏర్పడటం ఆశ్చర్యం కారు."

"తుంగభద్రస్కీము విషయమై ప్రభుత్వంవారి పద్దప్లానులు అంచనాలు తయారుగా ఉన్నవి. రిజర్వాయరు కొరకై కావలిసిన ప్రాంతభూమిని సంపాదించడానికై ప్రభుత్వంవారు పని ప్రారంభించి ఉన్నారు.

ఈ నదీజలాన్ని ఏవిధంగా విభజించవలెననే విషయంలో ఈ నదీజల వినియోగానికి హక్కుదారులైన తదితరు లందరితో స్వయవ్యవహారపరిష్కారం అయ్యేలోపుగా మద్రాసు రాష్ట్రంవారు నిజాంరాష్ట్రంవారు వెంటనే ఒడంబడికకు రావచ్చు. నిజాంప్రభుత్వంతో ఒక తాత్కాలికమైన ఒడంబడికను ఏర్పరచుకున్నాము. ఒక చిల్లరవిషయం మాత్రం ఇంకా పరిష్కారం కావలిసివుంది. ఇపుడు నిర్మింపబోయే రిజర్వాయరుకు ఆయ్యే ఖర్చులో ఉభయులం చెరి సగం భరించుటకు ఒప్పుకున్నాము. కాని నదీజల విభాగంలో రిజర్వాయరు లేనపుడు మాకు విని యోగపడే జలప్రమాణాన్ని మా వంతు లెక్కలో మినహాయించి లెక్కగట్టాలి.

త్వరలోనే భారతప్రభుత్వంవారి మధ్యవర్తిత్వ సహాయంవల్ల ఈవిషయంలో నిజాంప్రభుత్వమునకునూ మద్రాసు ప్రభుత్వమునకునూ వ్యవహారం సవ్యంగా పరిష్కారం కాగలదు.

## "మేము స్వతంత్రులం"

### లెబనాన్ అధ్యక్షుని గంభీరోక్తి

లండను, నవంబరు 28:—

"మేము స్వతంత్రులము" అని నేడు లెబనాన్ అధ్యక్షుడు ఖౌరీ 'డెయిలీ టెలిగ్రాఫ్' విలేఖరితో చెప్పినాడు. ప్రతిష్టంభన అంతమైనదిపక ఖౌరీని విలేఖరిసందర్శించడం ఇదే ప్రథమం.

ఖౌరీదృష్టిలో లెబనాన్ ప్రభుత్వానికి సంబంధించినవరకు రాజ్యాంగసమస్య లేనే లేదట. ఇంతవరకు జరిగిన కర్మకాండ సర్వం లెబనాన్ ప్రభుత్వం వైఖరిలో మార్పు తేలేదట.

"మా ప్రభుత్వం యథాప్రకారం వ్యవహరిస్తున్నది. అదేవిధంగా పార్లమెంటు సైతం నడక సాగిస్తున్నదని ఖౌరీ గంభీరంగా ప్రకటించాడు.

## టర్కీ భూకంపము

### 1800 మంది మరణం

అంకారా, నవంబరు 26:—

శనివారంనాటి భూకంపంవల్ల టర్కీలో 1800 మంది మరణించారనీ, 29 గ్రామాలు పూర్తిగా ధ్వంసమైనవనీ, స్మార్నా పాంసూన్ ప్రాంతంలోని 25 మైళ్ల రైలు మార్గం నాశనమైనదనీ, పెద్ద రహదారి మార్గము లనేకములు మాయమైపోయినవనీ అంకారా రేడియోలో ప్రకటించారు.

# కీవు పడమర తీవ్రపోరాటం

## వేలకొద్ది యూదులసంహారం

లండను, నవంబరు 28:—

కీవుకు పడమరగా తీవ్రపోరాటం జరుగుతోంది. నీపరునదీ వలయంవద్దను మాత్రమే గాక ఇంకా దక్షిణంగా కెర్చికిఆగ్నేయంగా నికోపోలువద్ద యుద్ధం జరుగుతోంది.

కీవుకు పడమరగానున్న యుద్ధరంగ మంతటనూ ధ్వంసమైన జర్మనుటాంకులు కాలిబరములవలె చెల్లాచెదరై యున్నవి. 20 మైళ్లవరకు విస్తరించిన యుద్ధరంగంలో 400 జర్మనుటాంకులు ఒక్కసారిగా యుద్ధంచేస్తున్నాయి. వీనిలో 2జను కొలదిగా నాశనమవుతున్నదని రష్యాలోని ఇజ్వేషియా పత్రిక వ్రాసింది. కీవుకు బిటామీరుకు మధ్య రష్యనులు కొత్త సేవలను తీసికొని వస్తున్నారనియు, ఆ ప్రాంతపు భూమి జర్మనులకు అనకూలంగా లేకపోయినప్పటికీ పట్టుదలగానే పోరాడుతున్నారనియు జర్మనువార్తా సంఘము ప్రకటించెను.

ఉత్తర రంగంలో గోమెలుకు పడమరగా క్రిచేవుకు నైరుతిగానున్న ప్రాంతంవరకుగల యుద్ధరంగంలో రష్యనులు తమ సేనలను యెక్కువగా చేర్చి పోరాడుచుండుటవల్ల జర్మనులు స్వస్థానరక్షణకై చాలా కష్టపడి పోరాడవలసివచ్చుచున్నదనియు జర్మను వార్తా సంఘము ప్రకటించెను.

జర్మను లెంత ఎదిరించి పోరాడినప్పటికి, రష్యనులు ప్రొపోయిస్కుకు పడమరగా ముందుకుపోయిరి. చాలా గ్రామములను ఆక్రమించారు. గోమెలుకు వాయవ్యంగాకూడా రష్యనులు ముందుకుపోయిరి. పిపెటునదీతీరపు దినుకుప్రాంతంలో రష్యనులు యీస్కు అనే పట్టణమును వశపరచుకొన్నారు. చెర్నియాలోవు ప్రాంతంలోను, బ్రూసిలావు ప్రాంతంలోను జర్మను టాంకు దళములను రష్యనులు వెనుకకుతరిమివేశారు. నిన్నటిదినము అన్నిరంగములలోను జర్మనుల తాలూకు 99 టాంకులు 14 విమానాలు ధ్వంసమైనాయి.

బాల్టెంసు సముద్రంలో 6 వేల టన్నుల జర్మనువారి ముంచివేయబడెను.

కీవువద్ద జర్మనులుచేసిన నరసంహారం

కీవువద్దనున్న రూటరు ప్రత్యేకవిలేఖరి యిలా వ్రాస్తున్నాడు:—కీవునగరాన్ని జర్మనులు 1941 సం॥ సెప్టెంబరులో ఆక్రమించారు. అటుపిమ్మట వెంటనే అక్కడనున్న యూదులను ముఖ్యంగా జర్మనులు సంహరించారు. 50 వేలు మొదలుకొని 80 వేలవరకు జర్మనులు సంహరించిన జనం లెక్కలేలుతోంది. ఇటీవల కీవునగరాన్ని తిరిగి జర్మనులు ఖాళీ జేసి వెళ్లిపోయేటప్పుడు ఆశవాసను జర్మనులు తవ్వితీసి దహనంచేసి అస్థికలను వెదజల్లివేశారు. వారు యీరీతిగా సంహరించిన జనంలో యూదులే ఎక్కువగా ఉన్నారు. రష్యను సైనికోద్యోగుల గూడా చాలామందిని ఈ రీతిగా దహనంచేసారు ఇప్పుడు తిరిగి యీ నగరం రష్యనుల వశమైనది ఇదంతా జరిగినయీ ఘోరరాక్షస కృత్యములను గూర్చి కీవ్ రష్యను అధికారవర్గం విచారణ చేస్తోంది. ఈ అధికారుల యెదుట సాక్ష్యమిచ్చిన వారి ద్వారా యీ వివరములు తెలిసినవి.

## విద్యార్థులకు హిందూ తత్త్వశాస్త్రబోధ

### సర్ రాధాకృష్ణన్‌గారి భావములు

కాశీ, నవంబరు 27:—

నేటిమధ్యాహ్నం సమావేశమైన యూనివర్సిటీబోర్డువారికి వార్షికనివేదిక సమర్పించుచు కాశీ హిందూ విశ్వవిద్యాలయోపాధ్యక్షుడగు సర్ రాధాకృష్ణన్‌గారు మరిబోధనీయమైనవిశ్వవిద్యాలయముగానించుచున్న ప్రయత్నములను వివరించి హిందూ ప్రజలయొడల విశ్వవిద్యాలయమునకు బాధ్యతకలదనియు, హిందూ మత సిద్ధాంతములను, తత్త్వశాస్త్ర సూత్రములను విద్యార్థులకు బాగుగా బోధించి హిందూ విజ్ఞానమును, తత్త్వశాస్త్రమును వారు ప్రజలకు సరిగా బోధించునట్లు చేయవలెననిరి. హిందూసనాతన ధర్మ సిద్ధాంతములు నూతన ప్రపంచ వ్యవస్థకును, ధర్మస్థాపనమునకును బునాదులుగా నుండగలవని నమ్మకమును వారు వెలిబుచ్చిరి.

1943 సం॥ 31 మార్చితో సంతమగు సంవత్సరమున విశ్వవిద్యాలయమునకు చాలా కష్టస్థితి కలిగెననియు, అల్లకల్లోలముగా నున్న పరిస్థితులలో పని ప్రారంభమయ్యెననియు, విద్యార్థులు 850 మంది తగ్గిరననియు ఉపాధ్యాయుల యొక్కయు, విద్యార్థుల యొక్కయు సాయముతో విశ్వవిద్యాలయము సరిగా పని చేయునట్లు చేయవలయ్యెననియు రాధాకృష్ణన్‌గారు చెప్పిరి

యూనివర్సిటీ ప్రెయినింగు కోరు ఎత్తివేయబడెననియు, 1944 సం॥ జనవరి నుండి దానిని మరల ప్రారంభించు నవకాశము కలదనియు ఆయన చెప్పెను.

విశ్వవిద్యాలయము విద్యాభివృద్ధికై ఏర్పడిన సంస్థగాని రాజకీయసంస్థకాదు. ప్రస్తుతి రాజకీయసమస్యల విషయమై విద్యార్థులు శ్రద్ధ వహించుట సక్రమమే. కాని రాజకీయములలో పాల్గొని కష్టములకు లోనగుట మరియొక విషయము

## రోమునకు రిబన్‌ట్రాపు రాక

స్టాకుహోం, నవంబరు 28:—

వాన్ రిబ్బెంట్రాప్ పోప్ నివాసస్థానంలోకి వచ్చివున్నాడట. టర్కీలోని పరిస్థితి విషయమై సంబంధించి, ఈయనను బెర్లినుకు పిలిపించలేదట. రోమునగరంలో నుండి జరుగగల అతి ముఖ్యమైన సంప్రదింపులలో జర్మనీపక్షాన పాల్గొనడానికి మంచి అనుభవపరుడైన విదేశాంగ వ్యవహారశక్తి అవసరమని జర్మనీ ప్రభుత్వం తలచివుంటుందని 'ఆఫ్‌బన్ బ్లాడెట్' పత్రికలో ప్రకటించారు.

# ఇటలీలో బ్రిటిష్ అష్టమసైన్యం భూరిసన్నాహము

## జర్మను సేనలకు హిట్లరు తాఖీదు

ఉత్తరాఫ్రికా, నవంబరు 28:—

సాంగ్రోనదిని బ్రిటిషు సైన్యం దాటి ఆవలియొడ్డున ఒకస్థిరమైన శిబిరస్థలం ఏర్పరచుచున్నది. ఈ ప్రదేశంలోనే అత్యధికంగా బ్రిటిషుసేన నదినిదాటి ఆవలివైపుకు పోతున్నది. ఆవలివైపున జర్మనులు యీతీత కాలంలో స్థిరంగా మకాము చేసి పోరాడవలెనని బలమైన రక్షణస్థానములను ఏర్పాటుచేసికొన్నారు. ఈరక్షణశ్రేణిని ఛేదించు నిమిత్తమై పెద్దదెబ్బ కొట్టడానికి బ్రిటిషు అష్టమసైన్యం సన్నాహములు చేస్తోంది మత్రెనిమూనాలు ఎగువనున్న జర్మను సైనికమకాములమీద దాడిసాగించి వస్తున్నాయి. తలకనితలంపుగా గాలివాన కొంచెంతెగ్గింది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని బ్రిటిషు అష్టమసైన్యం వేగంగా సాంగ్రోనదిని దాటింది. చాలా యుద్ధసామగ్రులను కూడా ఆవలియొడ్డునకు చేర్చారు. సాంగ్రోనదీ ముఖద్వారంనుంచి ఆనదీతీరమువెంట 12 మైళ్ళు ఎగువను ఆర్చీడ్డివన్న బ్రిటిషు సేనల మకాముపై జర్మనులు ఫిరంగులు కాల్చారు.

దానికి కొంచెం దక్షిణంగా ఉన్న (1) విల్లాసాంటామారియా (2) బోర్లెల్లా అనే గ్రామాలను జర్మనులు ధ్వంసంచేసి తగుల బెట్టిపోతున్నారు.

బ్రిటిషు అష్టమసైన్యానికి మాంటుగామెరీసేనాని ఒక సందేశమును యీ క్రింది విధంగా ప్రకటించాడు. జర్మనులపై మనము బ్రహ్మాండమైన దెబ్బ కొట్టాలి. జర్మనులను రోమునగరానికి ఉత్తరంగా వెనకకు తరిమివేయడానికి కాలం సమీపించింది.

### జర్మను సేనలకు హిట్లరు తాఖీదు

సాంగ్రోనదివద్ద బ్రిటిషు సైన్యాన్ని నుండుకు రానీయకుండా జర్మను సైన్యం సర్వశక్తులను వినియోగించి పోరాడవలెనని కాసిలేడి సాంగ్రోపర్వత ప్రాంతమునుండి బ్రిటిషుసేనను రానీయవద్దనియు, కాసినోనుండి రోమునకు చాలా దగ్గరమార్గంగా రస్తా ఉన్నది. గనుక కాసినో నగరాన్ని చాలా పట్టుదలతో రక్షించవలసినదనియు జర్మను సేనలకు హిట్లరు కొక ఉత్తరువును జారీచేశాడు.

గాలిగ్లియానో నదికి ఉత్తరంగా, గెయిటా సముద్రతీరమువద్దనున్న జర్మను సైనికస్థావరములమీద బ్రిటిషు యుద్ధనావలు ఫిరంగులను కాల్చినవి. తిరిగి జర్మనులు ఫిరంగులను కాల్చారు గాని, ప్రయోజనం లేకపోయెను.

### అమెరికను మూడవ డివిజను సైన్యం ఇటలీకి వచ్చింది

అమెరికను మూడవ డివిజను కాల్బలసైన్యం ఇటలీకి చేరింది. ఇటలీ యుద్ధరంగంలో పనిచేస్తోంది. ఈ అమెరికను డివిజను సేన ఇదివరలో సిసిలీ యుద్ధమందు పని చేసింది.

### ఆస్ట్రియాలో నాజీ విరోధం

స్టాకుహోం, నవంబరు 28:—

ఆస్ట్రియాలో దినమునకు ఎనిమిది మంది దేశభక్తులను నాజీలు అరెస్టు చేస్తున్నారని ఒక స్విట్జర్లాండు వార్త. నిర్బంధితులలో కాథలిక్ మతప్రచారకులు చాల మంది వున్నారట. త్వరలో ఆస్ట్రియా దేశభక్తులందరులనీ ఏకోద్యమం స్థాపించబోగున్నారని వినికిడి.

### జిబ్రాల్టరలోకి కొత్తగా మిత్రసైన్యాల రాక

లండను, నవంబరు 28:—

అట్లాంటిక్ నుండి 17 మిత్రరాజ్య వాణిజ్య నౌకలు వచ్చి జిబ్రాల్టర్ రేవులో దిగినవని జర్మను వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

మద్రాసు ఆఫీసు : 337, తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

## టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, ది 31-3-1944 తేదీలోపుగా పాలకొల్లు మునిసిపల్ ఏరియాలో సుమారు రు 5500/- లు కిమ్మతుగల రెండు కంకర రోడ్లు వేయుటకు సీలుచేసిన టెండర్లు రెండు వేరువేరుగా ది 9-12-1943 తేదీ సాయంత్రం 4 గంటలలోగా మునిసిపల్ కమీషనరు గారివే తీసికొనబడును. ఒకొక్క టెండరు ఫారము వెల రూ 2/-లు మునిసిపల్ ఆఫీసులో జమకట్టినమీదట సప్లయి చేయబడును. ఇతర వివరములు ఆఫీసునుండి తెలిసికొనవచ్చును.

(సం.) బి. సూర్యనారాయణరావు,
కమీషనరు.

## నోటీసులు

బాపట్ల సబుకోర్టులో
S. C. 82/1943.

వాది:—P. S. T. Saye Esq.

ప్రతివాది:—ఆకుల సుదర్శనరావుకు తెలియజేయునది ఏమనగా.

వాదిగారు నీమీద ప్రాంశెరీనోటు బట్టి రు. 806-14-4లకు వైకోర్టులో దావా దాఖలు చేసినందులకు నీ అక్షేపణకు 3-12-43 తేదీకి హాయిగా వేసినారు. ఆ రోజున పగలు 10 గంటలకు సదరు కోర్టు వారి ఎదుట స్వయంగాగాని వకీలుగారి ద్వారాగాని హాజరయి నీకున్నట్ల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో నీ పరోక్షమందు తీర్మానించుదమవును.

పంగులూరి మాణిక్యరావుపంతులు,
వాదిగారితరపు వకీలు, బాపట్ల.

## పెద్దాపురం మునిసిపాలిటీ

ఇందు మూలకముగా అందరికిని తెలియచేయడమేమనగా, అనంతపురం జిల్లా, కల్యాణదుర్గం తాలూకా, యలగవంక గ్రామం బొల్లు మరిప్ప కొమారుడు బసప్ప అను నతడు యిటీవల 1½ సంవత్సరం క్రిందట నిస్సంతువుగా గతించినాడు అప్పట్లో ఆతని కుటుంబము యితరులకు అప్పులవలసిన బాకీలు లేమిన్ని వుండినవి లేదు. ఆతనికి సదరు గ్రామం (యలగలవంక) పొలములో సర్కారు పుంజ సర్వే 228-2, 219-2, 258-8, 257-3, సంబర్గల జమీనులున్ను, యింకా యితర జాయిదాదులు కూటుంబభాస్తులు చెందివుంటున్నవి. అతనికి మా కక్షిదార్లు సదరు గ్రామం బొల్లు పెద్దనాగ బసప్ప, బసిరెడ్డి కొనురుడు బసిరెడ్డి అనువారలు పనిమీద వారు సదరు లేటు బసప్ప భార్య తిమ్మక్క యిటీవల, మా కక్షిదార్ల కుకొన్ని వారల దురోధనలకు లోబడి, సదరు లేటు బసప్పకు చెందిన ఆస్తులను ముందు మా కక్షిదార్లకు చెందనీయరాదను దురుద్దేశ్యముతో యితరులకు అన్యాక్రాంతం చేయ నెంచినట్ల తెలియవచ్చినది. సదరు తిమ్మక్కకు అట్ల ఆస్తులను ఆయకం, విక్రయం, బదిలీ చేయుటకు అవసరముగాని, హక్కు అర్హతగాని వుండునదిలేదు. ఇటుండిన్ని సదరు తిమ్మక్కనుండి లేటు బసప్ప ఆస్తులను ఆయక విక్రయాలు యితరులైన పొందిన వారికి అందులో యేలాటిహక్కు కలుగనేరదు. గాన ముందు మా కక్షిదార్లు సదరు వి. యు. యు లో తేబోవు వ్యవహారమునకు ఖర్చులు నష్టమునకు బాధ్యులుగా పొందరని తెలుపబడినది.

కె. సి. సుబ్బారావు,
బి. ఏ., బి. ఎల్., ప్లీడరు, అనంతపురం

## ఉచితము

మా రేడియం న్యూగోల్డు, ఆభరణాలను అమ్మి నెలకు రు. 800/-లు గణింతుగొనండి ఇది గీటురాతిపై అసలుబంగారంవలె నుండి తీగగాను, రేకుగాను చేయవచును. 6 తులల రేడియంగోల్డు ఒక జత ఫ్యాన్సీగాజులు, ఒక జత వెలిపోసులు, రెండు గ్రాతి ఉంగరాలు శాంపిలుగా పంపబడును. స్కీములను పూర్తివివరాలు ఉచితము. 2(2-111)

NEW GOLD WORKS Ltd.,
P. B. 240, Lahore

## గంటలపంచాంగం

స్వభాను వత్సర మార్గశీర్ష శు॥ తృతీయ 1943 సం॥ నవంబరు 30 మంగళవారం

మం॥ తృ సా 5-59 పూ సా 3-15 వర్జ్యం సా 3-38 ల 5-9 కు.

శు॥ చవితి డిసెంబరు 1 బుధవారం

బు॥ చ మ 3-57 ఉ సా రా 3 48 వర్జ్యం సా 12-42 ల 2-17 కు.

# ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మార్గశీర్ష శు॥ ద్వితీయ
సోమవారము

## అక్రమమగు కోర్కె

ఆంధ్ర వాణిజ్య సంఘమువారు మొన్న భారత ప్రభుత్వ వాణిజ్య సభ్యుడగు అజీజుల్ హక్ గారికి సమర్పించిన విజ్ఞప్తియందు చాల ప్రధానమగు వాణిజ్య సమస్యలు కొన్ని వర్ణించి యుండిరి. భారతదేశపు ఎగుమతి వ్యాపారమున కవసరమగు నౌకాసౌకర్యములు లభింపమిచే దేశీకు వాణిజ్యమునకు సభవించుచున్న ప్రమాదము వానిలో ముఖ్యమైనది. ప్రస్తుత మీ దేశము నుండి ఏ సరకు ఎగుమతి చేయవలెనన్నను, బ్రిటిషు అమెరికను ప్రభుత్వము లొసగు నౌకాసౌకర్యములపై నాధారపడవలసియున్నది. ఆ ప్రభుత్వములు నౌకలలో రవాణాసౌకర్యము కొనగుటలో తమ తమ దేశీయులగు వర్తకుల ఆవశ్యకతలు మాత్రమే ముందు జూచుకొనుట సహజము. అందుచే, భారతీయ వర్తకులకు రవాణాసౌకర్యము లభింపక ఎగుమతి వ్యాపారము స్థిలమై పోవుచున్నది.

దీనికితోడు, బ్రిటిషు ప్రభుత్వపు పెట్టుబడితో వాణిజ్యము సాగించుచున్న యు. కె. సి. సి. వారనుసరించుచున్న పద్ధతులవలన, ప్రస్తుత మున్న పరియితమగు ఎగుమతి వ్యాపారమందు గూడ అధికభాగము, భారతీయ వర్తకుల చేతులనుండి తప్పి బ్రిటిషు వాణిజ్యసంస్థల హస్తగతమగుచున్నది. ఇపు డున్న యెగుమతి వాణిజ్యమును భారతీయ వర్తకు లెన్నియో వత్సరములుగ కృషిచల్పి నిర్మించుకొని యుండిరి. నేటి యుద్ధపరిస్థితులవలన, ఆఫ్రికా, ఆసియాఖండములందనేక దేశములతో కొత్తగ వాణిజ్యమును నెలకొల్పుకొనుటకు భారతీయులకు అపూర్వమగు అవకాశము లేర్పడినవి. కాని, యు. కె. సి. సి. వారు వాణిజ్యమునందు నెలకొల్పుకొనుచున్న "గుత్త" పద్ధతుల వలనను, భారతీయవర్తకులకు నౌకాసౌకర్యములు లభింపమి వలనను, ఆయవకాశములన్నియు జారిపోవుచున్నవి. వ్యవహారములు సరిగా కొనసాగుచో— సంగ్రామము ముగియు నరికి—భారతదేశమున కిప్పుడు కలుగుచున్నంతమాత్రపు యెగుమతి వాణిజ్యమైనను లేక పోవచ్చును. ఇట్టి ప్రమాదమును తప్పించవలెననినయెడల, యు. కె. సి. సి. వారికి ప్రత్యేక సౌకర్యముల నిరాకరించుటయే గాక, ఆంధ్ర వాణిజ్యసంఘమువారు సూచించినటుల, భారతీయ ఎగుమతి వాణిజ్యమున కెక్కువ నౌకాసౌకర్యముల సాధించుటకు ప్రభుత్వము వారు గట్టి ప్రయత్నములు గావింపవలసి యున్నది.

కాని, వాణిజ్యమండలివారి విజ్ఞప్తియందు, లేశమైనను ప్రజామోదము బడయజాలని కోర్కెలు గూడ లేకపోలేదు. 'ముద్ర'లు లేని బట్టను విక్రయించుటకు ఇదివర కొనగబడిన గడువును డిసెంబరు 31 తేదినుండి 1944 జూన్ నెలాఖరువరకును పొడిగింపవలెనను సూచన అట్టి వానిలో నొకటి. బట్టల ధరలు, మామూలు కంటె నాలుగైదు రెట్లుగ హెచ్చిపోవుటవలన, ప్రజా బాహుళ్యము తీవ్రతయు సంవత్సరము పైగా గగ్గోలు పెట్టుచున్నది. వివరీతమగు ధరలను ప్రజలు భరింపజాలరని అధికారులును, వర్తకులును గూడ అంగీకరించి యుండిరి. దేశమునందు తగినంత సరకు ఉత్పత్తి యగుట లేదనియు, అందుచే ధరలీవిధముగ హెచ్చెననియు అధికారులును, ప్రజలును గూడ మొదట తలంచిరి. ఈ లోటును తీర్చుటకుగాను, ఉత్పత్తి నధికమొనర్చుటకును, సరసమగు ధరల నిర్ణయించుటకును ప్రభుత్వము వారు పదినెలల క్రిందటనే నిశ్చయించి, ఆ విషయమును బహిరంగముగ వెల్లడించిరి. ఆ నిర్ణయమును అమలు జరుపుటకుగాను, వర్తకులు తమ వద్దనున్న 'నిలువ'ను దెలుపవలెనని అధికారులు కోరినపుడు, వర్తకులు అపారమగు సరకును దాచియుంచుకొనిరనియు, దేశమునం దిటీవలి బట్టకరవునకును, ధరల పెరుగుదలకును కారణము, వర్తకులు సరకు దాచుకొనుటయే కారణము గాని, ఉత్పత్తిలేకపోవుట గాదనియు వెల్లడియయ్యెను. అధిక లాభముల ఆశచే ఇట్టి పద్ధతి ననుసరించి ప్రజాసరవస్థల పాలుచేసిన వర్తకుల మొదల పానుభూతి గన్పరువవలసినదిగాదు. అయినను, ప్రభుత్వమువారేసరకును విక్రయించు కొనుటకు మొదట వర్తకుల కొసగిన గడువు వంతవరకు రెండుసారులు పొడుగించిరి. వర్తకులా సరకు నిప్పటికిని విక్రయించుకొనక పోయినచో అది వారిదే తప్పు. వారి స్వలాభముకొరకుగానును, ప్రజలందరు మరి ఆరు నెలలకాలము, తమకు కావలసిన బట్టకు విపరీతమగు ధరలనే చెల్లించునట్లు చేయుటకంటె, దారుణమగు అన్యాయ ముండదు.

ఆంధ్రవాణిజ్యమండలిగాని, ఇతర వర్తకులు గాని ప్రజాసామాన్యము యొక్క యోగక్షేమముల నేమాత్రము నాలోచింపక ఇట్టి అక్రమమగు కోర్కెల గోరుట ఆశ్చర్యకరము. బలవంతులగు వర్తకులు వత్తిడికి లొంగి, భారతప్రభుత్వమువారు—బట్టల ధరల కంట్రోలు సమలు జరుపుటయం దాలస్యమొనర్చుచుండిరని — ప్రజలిప్పటికే నిస్పృహ చెందుచున్నారు ఇపు డీ గడువును మరల పొడిగించుచో ఆ నిస్పృహ మరింత అధికమగును. వర్తకుల కష్టములు నిజమైన వని ప్రభుత్వమువారు తలచుచో, వారివద్దనున్న నిలువ సరకును తామే తీసుకొని, వారికి కొంత పరిహార మొసగవచ్చును. అంతియగాని, బట్టలకు కంట్రోలు ధరలను అమలులోనికి తెచ్చుటయందేమాత్రము నాలసింపరాదు.

## ఢిల్లీలు వైదివాన్ చమనులాల్ విడుదల

లాహోరు, నవంబరు 28:—

1942 సం॥ ఆగష్టు నుండి డిటెన్షనులో నున్న దివాన్ చమన్‌లాల్ గారు బఠ్ఠిగా నుండుటవల్ల నెల రోజులు పెరోలుపై విడుదల చేయబడుచున్నాడని తెలియుచున్నది. చమన్‌లాల్ గారిని విడుదల చేయుటకు పంజాబు ప్రభుత్వమువారు ఉత్తరువులు గావించిరి.

## అహ్మదాబాదులో రేషను

అహ్మదాబాదు, నవంబరు 28:—

అహ్మదాబాదులో 7 లక్షల రేషను కార్డులు పంచేపని మొదలు పెట్టబడెను. 400 మంది కలల ఒక సిబ్బంది యీ పని చేస్తున్నారు.

## స్టాలిను - రూజువెల్టు చర్చిలు సమావేశం

### చైనాసంగతి ఏమిటి?

లండను, నవంబరు 26:—

రూజువెల్టు, చర్చిలు, స్టాలిను వీరు ముగ్గురున్ను సమావేశమై సంప్రతించేటప్పుడు చంకైషేకుగారు కూడా ఆకూటంలో చేరుతారా అనే విషయమై లండనులోని రాజకీయవేత్తలు కొన్నిదినాలనుంచీ సూచిస్తున్నారు. మొన్న నీమస్య మాస్కోనగరంలో గూడ పెద్దమిత్రరాజ్యాల విదేశాంగమంత్రులున్ను కలిసి సంప్రతించి ఒక సమానానుమతిపచ్చి ఖరారు కాగితం వ్రాసికొన్నప్పుడు సంతకములు చేసేసమయంలో మాత్రము చైనారాయబారికూడా హాజరై తగిన సంతకంచేశాడు. కనుక ఇప్పుడు కూడా అదేవిధంగా రూజువెల్టు చర్చిలు స్టాలినుగార్లు ముగ్గురు కలిసి వ్యవహారాలన్నీ చర్చించి ఏదైనా పరస్పరాంగీకారపత్రము వ్రాసికొనేయెడల దానిమీద సంతకంచేయుటకు చంకైషేకుగూడా హాజరుకావచ్చును. కాని వారు చర్చలు చేసేసమయంలో చంకైషేకు కూడా హాజరుకావలెనికోరుతూ చంకైషేకుగారికి ఆహ్వానం పంపించరని చెప్పకొనుచున్నారు. చైనాలో రోడిను ప్రభుత్వ కాలం గురించిన్నీ చంకైషేకు రహస్యాలు మొదల తూర్పీభాగంతోనే ఉంటున్నాడు. అటుపిమ్మట తీవ్రజాతీయవాదిగా మారిపోయినాడు. చైనామీదకు జపాను దండయాత్ర సాగించి నప్పటినుండియు లిట్వినెంకొ మొదలైన సుప్రసిద్ధ కమ్యూనిస్టు ప్రముఖులను సేనానులతో చంకైషేకు అన్యోన్యంగా వ్యవహరించుట మానిపించాడు. చైనాకు రహస్యమంచి ఆయుధాలు లాట్టిపిట్టలమీద మెట్టమార్గంగా రావడం సాగింది.

చర్చిలు రూజువెల్టు స్టాలినుగార్లు కలిసి సంప్రతించే విషయాలు ముఖ్యంగా యూరోపు ఖండానికి మాత్రమే సంబంధించినవైనంటాయి. అయితే ఆసియాఖండ విషయమై చర్చ ఏ సందర్భంలో వస్తుంది అంటే, పస్యాలోని పసిఫిక్కు సముద్రతీరమునందు. అనగా జపానుకు సమీపంగా, కొన్ని విమానాశ్రయములను అమెరికావారు కావలెనని అడుగునప్పుడు ప్రాన్యుఖండమునకు సంబంధించిన చర్చ రావచ్చును. జపానును ఓడించుటకు రష్యాలో సైబీరియా కోస్తాప్రదేశాలు అమెరికావారికావాలి కాని, జర్మనీని ఓడించడం పూర్తయైనపిమ్మటనే జపానును ఓడించుటకు ఏమనుకోవలసియున్నది. కనుక, ఆ రష్యా కోస్తాప్రదేశాలలో అమెరికా విమానాలు ఆశ్రయ మివ్వడంవిషయమై జర్మనీని ఓడించి తర్వాతనే రష్యా ఆలోచిస్తానంటుంది ఇటీవల బ్రిటిషువిమానాలు జర్మనుమీదకు వాడిబడలి బర్లినవగరంమీద బాంబులవర్షం సరిపించి వస్తున్నాయి. ఇందువల్ల జర్మనీ ప్రభుత్వముయొక్క ఆయువుపట్టుమీదనే మిత్రవిమానాలు దెబ్బ కొట్టుచున్నాయి జర్మనీమీదకు మిత్రరాజ్యాలు జాయింటుగా సాగింపబోయే దండయాత్ర కిది నాందీ ప్రస్తావనగా ఉంది. కాబట్టి జర్మనీని, దాని ఆశ్రిత రాజ్యాలను ఓడించి లోబరచుకొన్న సందర్భంలో యీయాదు మిత్రరాజ్యాలున్ను జర్మనీ తో ఏవిధంగా వ్యవహరించవలెనే విషయమైనా ముందుగా కలిసి సంప్రతించుకొని సమానాభిప్రాయానికి రావాలి. వీరు చేసికొన్న నిర్ణయములను ఎప్పుడు అమలుపరచుకోవలెనో చెప్పడానికి వీలులేదు. మిత్రరాజ్యాలవారు అంచనా వేసిన దానికంటె కొన్ని నెలలు ఇంకా ముందుగానే అమలు పరచవలసిన అగత్యం కలుగవచ్చు.

### చర్చిలుగారివనులు స్టాలిన్‌సేనాని మాస్కో ఉంటాడా?

బ్రిటిష్ దక్షిణాఫ్రికా ప్రధాని యన్ స్మట్సు సేనాని లండనుకువిచ్చేసియున్నాడు ఇంకా కొంతకాలం ఆయన లండనులోనే ఉండవచ్చునని తోచుచున్నది.

స్టాలినుతో కలిసికొని మాటాడుట కోసం చర్చిలుగారు బయలుదేరి వెళ్లినట్లయితే, చర్చిలుగారు చూస్తున్న వ్యవహార కార్యములను స్మట్సుసేనానికి ఒప్పజెప్పి వెళ్లవలసి లండనులో అనుకుంటున్నారు. స్మట్సుసేనాని లండనుకు రెండుమాసాల క్రిందట వచ్చినతోడనే చాలా ముఖ్యమైన యుద్ధవ్యవహారాలను యుద్ధానంతర వ్యవహారాలను స్మట్సుసేనానికి చర్చిలుగారు ఒప్పజెప్పుతున్నారని అనుకొన్నారు. స్మట్సుసేనాని యుద్ధవ్యవహారాల్లోను శాంతిసమయ వ్యవహారాల్లోను చాలా అనుభవశాలి.

## కలకత్తాలో చావులు

కలకత్తా, నవంబరు 28:—

నవం 27 వ తేదీతో అంతమైనవారంలో కలకత్తా ఆసుపత్రులందు 297 నిరుపేదలైన రోగులు మరణించిరి అంతకుముందువారంలో మరణసంఖ్య 361.

## పూరీలో చావులసంఖ్య

పూరీలో నవం 27 వ తేదీ అంతమైన వారంలో 69 మంది చనిపోయిరి. 20 మంది కలరావల్లను 21 మంది జ్వరంవల్ల తతిమా వారు యితరకారణాలవల్లను మరణించిరి. చనిపోయినవారిలో 15 మంది నిరుపేదలు.

## భారతపారిశ్రామికాభివృద్ధి

### రాజకీయసమస్యా పరిష్కారం

సర్ రామస్వామిమొదల్యారు సూచనలు

హైదరాబాదు, నవంబరు 28:—

ఇండియాప్రభుత్వసభ్యులిద్దరు మెంబరు సర్ రామస్వామి మొదల్యారుగారు నిన్న సాయంత్రము కౌన్సిల్‌హాలులో యుద్ధానంతర పునర్నిర్మాణమునుగూర్చి ముచ్చటించుచు, భారతదేశములో పారిశ్రామికాభివృద్ధి వెనకబడియుండుటకు కారణము చవకగా విద్యుచ్ఛక్తి లభింపకపోవుటయే అని చెప్పిరి. ఇటీవలనవాబు సభకు అధ్యక్షులవహించెను. బేరారు రాకుమారియు, నిజాము ప్రభుత్వ కార్యనిర్వాహకసంఘసభ్యులను సభికులకరించి యుండిరి.

సర్ రామస్వామి మొదల్యారుగారి కిరకను యిట్లు చెప్పిరి:—

వ్యవసాయాభివృద్ధికి గూడ విద్యుచ్ఛక్తి అవసరము. యుద్ధపరిశ్రమలు ఆగిపోవుటవల్ల నిరుద్యోగులను వారికి పనులు కల్పించునిమిత్తమై అన్నిరాష్ట్రములును, సంస్థానములును యుద్ధానంతర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీములను, రోడ్లు అభివృద్ధి స్కీములను, నీటిపారుదల మున్నగు ప్రజోపయోగమగు స్కీములను తయారుచేయవలెను.

### కంట్రోలు అవసరము

యుద్ధానంతరము తమ వినియోగమునకు కావలసిన వస్తువులకై ప్రజలు ఎగబడుదురు గత యుద్ధానంతరము చేసినట్లు కంట్రోళ్లన్నిటిని తొలగించిన చో మహాసర్థము వాటిల్లును, కనుక ప్రజలకు కావలసిన వస్తువుల విషయమై కంట్రోలు అవలంబింపవలెను. యుద్ధానంతరము యితర దేశములనుండి యిష్టమువచ్చినట్లు యంత్రపరికరములను దిగుమతి చేయకుండుచూచుటకు గూడ కంట్రోలు అవసరము. ఏవస్తువులను తెప్పించుటవసరమో, వేనిని అభిమానము చూపవలెనో తెలుపు పట్టికలను యిప్పుడే రాష్ట్రీయ ప్రభుత్వములను సంస్థాన ప్రభుత్వములను తయారు చేయవలెను. ఈగోర్కెలు తరువాత అఖిల భారత దృష్టితో పరిశీలింపబడును. పారిశ్రామికాభివృద్ధి పర్వతో ముఖముగా నుండునట్లు చూచుటయావశ్యకము.

### స్టర్లింగు నిలువల ఉపయోగము

బంగారము నకై ఈ దేశము లాచాలా గిరాకీయుండును. ఐనను, భారతదేశపు స్టర్లింగు నిలువలను బంగారము కొనుటకు ఉపయోగింపరాదు. యంత్రసామగ్రి తెప్పించుటకు ఈ నిలువలను ఉపయోగించవలెను.

### వాణిజ్యసంస్థల కర్తవ్యము

భారతదేశమునందలి వాణిజ్య సంఘముల పారిశ్రామికాభివృద్ధినే ప్రధానముగా సెచుచు వ్యాపార వాణిజ్య సంబంధమగు సమస్యల విషయమై శ్రద్ధ వహింపకుండెను. ఉత్పత్తియును వివిధరకములు సరుకులలో వర్తకముచేయు సంస్థలను యిప్పటినుండియు వాణిజ్యసంస్థలు నెలకొల్పవలెను.

యుద్ధానంతర పునర్నిర్మాణమునకు సంబంధించిన యితర విషయము లనేకములు కలవు. వస్తువులకు పిఠాపురు చెప్పుట, రోడ్లు పడినవారికి భీమాసౌకర్యములు కలుగజేయుట, విద్యాభివృద్ధి, సాంఘిక సేవ, ప్రసూతులకు, శిశువులకు శరణాలయము లేర్పరుచుట, వైద్యసహాయము మున్నగునవి ముఖ్యములు. వీనికి తగిన యేర్పాట్లు చేయవలసి యుండును.

### భారత కాన్ఫెడరేషను

భారతదేశములో యుద్ధానంతర పునర్నిర్మాణ రాజకీయముల విషయమై ప్రస్తావించుచు సర్ రామస్వామిగారిట్లు చెప్పిరి:—

బ్రిటిషు కామనువెల్తునందలి యితర అధినివేశములతో సమానమగు అధినివేశ ప్రతిపత్తి యొసంగుటయే తమ ఆశయమనియు, ఇష్టము వచ్చినచో కామన్ వెల్తునుండి విడిపోవు హక్కుగూడ భారతదేశమునకు వుండునని యును, బ్రిటిషు ప్రభుత్వమువారు స్పష్టముగా నిర్వచించియుండిరి. బ్రిటిషువారి అధికారము మనల నణచివేయుచున్నదనిగాని, మనలో విభేదములు కలుగజేయబయత్నించుచున్నదనిగాని చెప్పట నిరుపయోగము. మన మందరము మనలోగల వక్రత్వమును తొలగించుకొని ఒకరి దృక్పథమును మరియొకరు అవగాహనము చేసికొనవలెను. సద్భావపూరితులమై, నిజమైన దేశభక్తులను, ముఖ్యముగా యౌవనులు సహనమును నిష్పాక్షికముగా, న్యాయదృష్టితో విచారింపవలసియున్నది. మన నెత్తిమీద కూర్చుని, మనల నణచివేయుచున్న ప్రాతనూక్తులను, ప్రాతనాయకులను విడనాడుచో మనము తలలెత్తుకొని తిరుగగలము, మనస్వయం పరిష్కరించ గలుగుదుము. గొప్ప ఖండమగు మన దేశములో కేవలము భాషలవలె సంచరించుచున్నవారిని పురుషపుంగవులుగా చేయగలుగుదుము. భారతదేశములో భిన్నభిన్నఖండము లున్నను భారతదేశ ఐక్యతను మనము కాపాడవచ్చును. మన దేశములో అనేక ఫెడరేషనులు, ఈ ఫెడరేషనులను బంధించునట్టియు, వానికి యింత స్వాతంత్ర్యము, ఎంత అధికారము యివ్వవలెనో అంత స్వాతంత్ర్యమును అధికారమును యిచ్చునట్టి కాన్ఫెడరేషను యేర్పరుచుకొనవచ్చును.

### ఛటారీనవాబు

ఛటారీనవాబుగారు సర్ రామస్వామి మొదల్యారును సభ్యుల కరుకపరుచుచు యుద్ధానంతర భారతసమస్య పునర్నిర్మాణమునకు సంబంధించినది కాదనియు, నిర్మాణమునకు సంబంధించినదనియు చెప్పెను.

ఉపన్యాసకునికి సులాయిమహమ్మదుగారు వందనములు సమర్పించుచు, విద్యుచ్ఛక్తి యభివృద్ధికై ఒక అవరణయోగ్యమగు ప్రణాళికను హైదరాబాదు ప్రభుత్వమువారు విచారించుచుండిరనియు, యుద్ధానంతర పునర్నిర్మాణసమస్యలను విచారించుటకు ప్రభుత్వమువారు 12 కమిటీలు నేర్పరచిరనియు చెప్పిరి.

## లేబర్ ప్రభుత్వస్థాపనమే మా ఆశయము

### కార్మికనాయకుని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 28:—

లేబర్ ప్రభుత్వస్థాపనమే కార్మికులు, ఆశయమనియు, ఈ ఆశయ సిద్ధికై కార్మికులు సర్వప్రయత్నములు గావించెదరనియు నేడు ప్రథమఢిల్లీరాష్ట్రీయ కార్మికసభలో అధ్యక్షోపన్యాస మొసంగుచు డా॥ జి. ఎన్. ముఖర్జీగారు ప్రకటించిరి విపరీతధరలవలన పనివారికి కలుగుచున్న అగచాట్లను నివారించుటగూడ సభవారి యాశయమని చెప్పుచు ప్రజాప్రతినిధి ప్రభుత్వస్థాపనమునకును స్వాతంత్ర్యమునకును పోరాడుచున్న దేశములవారితో కార్మికులు చేతులుకలపవలెనని ముఖర్జీగారు కోరిరి.

స్థానిక స్వపరిపాలనా సంస్థలలో కార్మికులకు తగిన ప్రాతినిధ్యము లేదని సర్వేవారు ప్రభుత్వమువారికి తెలిపిరి. ఢిల్లీ మునిసిపల్ కమిటీలోను, ఆహారసలహా సంఘములలోను కార్మికులకు స్థానములు ప్రత్యేకింపవలెనని కోరిరి.

ప్రతి కార్మికునికిని అధమ పక్షము 30 యూ లభింపవలెననియు, పనివారికై చౌకధాన్యపు గుడుకొణములను స్టాండర్డుబట్టలు కొణములను ఏర్పరుపవలెననియు సభవారు కోరిరి.

## మిత్రసేనలు సామోసును ఖాళీచేసిన విధం

### డొడెకనీసుదీవుల యుద్ధ వ్యవహార వివరాలు

అంకారా, నవంబరు 27:—

జర్మనుల సమక్షంలోనే సామోసుదీవిలోని మిత్రసేనలన్నీ పూర్తిగా ఆదీవిని ఖాళీచేసి వెళ్లిపోయినవని టర్కీకిచేరిన వార్తలు తెలిస్తోంది.

100 కిజాల దూరంలో జర్మను జలాంతర్గాములు తిరుగుతూనే ఉన్నాయి. కాని, చిన్నచిన్న నౌకలలో యెక్కి బ్రిటిషు సేనలు, గ్రీకుసేనలు, ఇటాలియను సేనలు నిశ్శబ్దంగా రాత్రివేళ ఆ దీవిని ఖాళీచేసి వెళ్లిపోయినాయి. సామోసుదీవిలో యుద్ధం జరుగనేలేదు. శత్రువులకు మిత్రసేనలు లొంగిపోవుట ఆ నేది జరుగనే లేదు జర్మనులు ఆదీవిలో అడుగుపెట్టకపూర్వమే ఆదీవిని మిత్రసేనలు ఖాళీచేసి వెళ్లిపోయినాయి. లీరోసుదీవిలో మిత్రసేనలు యుద్ధకైదీలుగా కొందరు జర్మనులను పట్టుకొనియుండిరి. వారినిన్నీ, సామోసుదీవిలో బ్రిటిషువారు బంధించియుంచిన కొందరు ఫాసిస్టులనున్ను మాత్రమే సామోసుదీవిలో విడిచిపెటి మిత్రసేనలు వచ్చినవని, ఆ దీవిని ఖాళీచేసేముందుగా ఆచట నున్న మందుసామగ్రుల కొంతిలను, పెట్రోలు కొంతిలను, మిత్రసేనలు ధ్వంసంచేసివచ్చాయి. లీరోసులోవలెనే జర్మనులు డైనమైటుబాంబులు విశేషంగా మిత్రసేనలపై ప్రయోగించారు. వాతీ ఆశీగ్రామంమీద 4 గంటలు ఏకధాటిగా జర్మనులు బాంబులు వర్షించారు. వీధులలో పరుగెత్తుతున్న పిల్లలమీద నిర్దాక్షిణ్యంగా ఆ జర్మను విమానాలు మరఫిరంగులను కాల్చెను.

### ఆంధ్రవిజ్ఞాన సమితి

చెన్నపురి, నవంబరు 29:—

పై సమితి యాజమాన్యమున సమితి భవనంలో రేపు (30 వ తేదీ) సాయంకాలము 6 గంటలకు శ్రీ కె. యల్. నరసింహారావుగారు రవీంద్రుని 'చిత్ర' నాటకమునకు వారు రచించిన తెనుగు అనువాదమును చదివి వినిపించెదరు. శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు అధ్యక్షత వహించెదరు.

### సవరణ

ఆదివారం (28-11-43) పత్రికలో వెలువడిన 'పాకిస్థాన్' గ్రంథసమీక్షలో "1936 ప్రభుత్వం కమ్యూనల్ అవార్డు ప్రసాదించింది" అని వెలువడింది. 1936 గాక 1935 లోనే మొదట బ్రిటిషు ప్రధాని మాక్డొనాల్డు ఈ కమ్యూనల్ అవార్డును ప్రసాదించినాడు.

## ప్రత్యేకద్రావిడస్థానానికి ఆందోళన

### ద. ఇ. లిబరలు ఫెడరేషను నిర్ణయం

సేలం, నవంబరు 27:—

దక్షిణ ఇండియా లిబరల్ ఫెడరేషను కార్యనిర్వహణ సభ నవం 26 వ తేదీన జరిగెను. పార్టీనాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకరుగారు చెట్టివాడు కుమారరాజా శ్రీ యం. ఏ. ముత్తయ్యచెట్టిగార్లు యితరులు సభకు హాజరైరి.

రాష్ట్రీయ జస్టిసుపార్టీ రాబోవు సమావేశం సేలంలో జరుపుటకును యుద్ధంవల్ల కొనాగనే ద్రావిడ నామును ఇండియా యితర ప్రాంతాల పేరుచేయువట్లు చేయుటకు ఆందోళన జరపాలనియు దక్షిణ ఇండియా లిబరల్ సంఘమును యిప్పటి పేరును దక్షిణ ఇండియా ద్రావిడసంఘమని మార్చవలెననియు తీర్మానాలు గావింపబడెను.

శ్రీ రామస్వామినాయకరుగారు నిన్న సాయంత్రం విక్టోరియా మార్కెటు మైదానంలో బహిరంగ సభయం దుపన్యసిస్తూ మదరాసు గవర్నరుగారు మద్యనిషేధం కొలగిస్తూ చేసిన ఉత్తరవు సమంజసముగా నున్నదనియు, తృప్తికరంగా ఏ మి చేయనియీ నిషేధం ఉండాలనికోరుట అవివేకమనియు జస్టిసు పార్టీవారు ప్రభుత్వ చర్యను ఆమోదిస్తున్నారనియు చెప్పిరి.

రాష్ట్రీయ సమావేశంకాగానే జస్టిసు పార్టీవారు ప్రత్యేక ద్రవిడస్థానమునకై ఆందోళన సాగింతురని నుడివిరి.

## రాకపోకలు

మదరాసు, నవంబరు 29:—

బరోడామహారాజు నిన్నరాత్రి బరోడాకు, పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్. ఏ. లిమ్‌ప్‌గారు తిరుచినాపల్లికి వెళ్లిరి.

సర్ ఏ. హెచ్. గజ్నవీగారు కలకత్తా నుండి నిన్న చెన్నపురికి వచ్చి మళ్లీ చెంగల్పట్టుకు వెళ్లిరి.

మేయరు డా॥ న్యాయపతిలక్ష్మీగారు మధురనుండి నిన్న చెన్నపురికి తిరిగివచ్చిరి.

## ఉద్యోగ నియామకాలు

రెజెన్యూబోర్డు సెక్రటరీగ శ్రీ టి. ఎస్. ఎస్. రాఘవన్ గారు, శ్రీ జె. ఎస్. కృష్ణస్వామి స్థానమందు నియమించబడిరి. కృష్ణస్వామిగారు స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరు (సెక్రటేరియట్) గా నియమించారు.

ప్రొటెక్షనిస్టు స్పెషలిస్టు (కోయంబతూరు) శ్రీ కె. సి. నాయక్‌గారికి జనవరి 6 తేదీనుంచి 45 రోజులు సెలవు ఇవ్వబడెను.

సర్ జార్జి బోసుగారు నవం 24 నుండి ఇండియన్ సివిల్ సర్వీసునుంచి రిటైరైనారు.

కీ॥ శే॥ రావ్ బహదూర్
నాయుడుగారు

వర్ధాగరం, నవంబరు 27:—

మాజీ మధ్యరాష్ట్రమంత్రి, న్యాయవాది రావ్ బహదూర్ నాయుడుగారు నేడు పరమపదించిరి;— ఆయన సంస్మరణార్థం పాఠశాలలు, కచ్చేరీలు మూతపడినవి.

## ఏలం ప్రకటన

బెజవాడ డి॥ ము॥ కోర్టులో

S. C. 508/43 E. P. 1066/43

వాది (D.Hr.):—ది ఆంధ్రా బ్యాంక్ లిమిటెడ్, బెజవాడ.

ప్రతివాదులు (J.D.R.S):—(1) సూరి సుబ్బరాయశాస్త్రి (2) యీ వెంకటేశ్వరరావు (3) యీ లక్ష్మీనరసింహశాస్త్రి 1 to 3 ప్రతివాదులు మైనర్లు అయినందున గార్డియన్ మేనమామ సుసర్ల గంగాధరశాస్త్రిగారు సాక్షి బందరు, రామానాయుడు పేట.

పై నెంబరు డిక్రి బాకీక్రిందను యీ దిగువ పేర్కొన్నట్లు దాఖలాఆస్తిని బెజవాడ డి॥ ము॥ కోర్టువారివల్ల ది 10-1-1944 తేదిన వేలం వేయబడును. కాబట్టి కొనవలదినవారు అక్టోబరు పక్షం 11 గంటలకు కోర్టుకు హాజరై వేలంపాటలో పాడుకోవచ్చునని యిందుమూలంగా తెలియపర్చడమైనది.

### వేలం ఆస్తి వివరం

ఇండియాగవర్నమెంటువారికల్ల స్థాపించబడినటువంటిన్ని బొంబాయిలో హెడ్ ఆఫీసు వున్నటువంటిన్ని, ఛుద్రాబుబాం

కావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములో ఏజన్సీలు కావలెను. ఏజన్సీమరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పీ. పీ. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO. P. B. 330, LAHORE.

కావలెను వటీనటులు, డాన్సర్లు, గాయకులు (స్త్రీపురుషులు) హీరోహీరోయిన్లు తెలిసినవారు కావలెను. తమ ఫోటోలు కనీసపుజీతమును తెలుపుతూ, ఫోటోలతో సహా వారి కొనగోరెదము. The General Manager, Argos, Lallaguda, Secunderabad. (Dn.)

— నవరత్నములు —

అసమాన శక్తివంతమైన నవరత్నఖచిత ఆభరణము

కలియుగ కల్పవృక్షమో, కామధేనువో!

పాపగ్రహ దోష నివారిణి, భూత, ప్రేత, పిశాచ, మాంత్రిక బాధలను నివారించును! బాలారిష్ట, భోగ, స్వాంతక, వజ్ర, వైడూర్య, మరకత, మాణిక్య, గోమేధిక, పుష్యరాగ, జాతక, ప్రవాళ, నీలంబులతోడి, నవగ్రహాంబులకు జీవాధారమైన రత్నకూటము!

ఆయురారోగ్య అష్ట ఐశ్వర్యములను ఇచ్చు జగత్ ప్రసిద్ధిచెందిన ఆభరణము!

| | | | |
|---|---|---|---|
| బంగారముతో చేసిన ఉంగరము | ... | ... | రు. 60 |
| వెండితో చేసిన ఉంగరము | ... | ... | రు. 40 |
| 9 విధి రత్నములు | ... | ... | రు. 40 |
| 1 విధి రత్నము | ... | ... | రు. 5 |

జగన్నాథ్స్

నవరత్నాల డిపార్టుమెంట్,

